# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 3 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## కొత్త సంవత్సర కానుకగా కొత్త మెట్రో కారిడార్ల నిర్మించడం మన అదృష్టం



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- సీఎం రేవంత్‌రెడ్డి సృజనాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు

2లో..

## భారతీయ జనతా పార్టీకి భారీ షాక్

- బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి

3లో..



## మౌలిక వసతుల కై మెడికల్ విద్యార్థుల ధర్నా

3లో..





## చెట్టును ఢీకొట్టిన ఆటో..

- 15 మంది కూలీలకు గాయాలు

4లో..

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు



వివరాలు 4లో

చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు.

హైదరాబాద్, జనవరి2 (నినాదం న్యూస్)

## ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

- ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
- పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

**సిద్దిపేట, జనవరి2 (నినాదం న్యూస్):** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం



కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు వీరీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల సంబురాలు

2లో..



- పలుగుట్ట గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా
- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది
- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

**చేవెళ్ల జనవరి 02(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలోని పలుగుట్ట గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి పెంటయ్య అధ్యక్షతన నూతన సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఆవిష్కరించారు

## రైతుబంధు సాయంపై విలీనమేషాలు

3లో..

- రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
- కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**అల్వాల్, జనవరి 2 ( నినాదం న్యూస్) :** జర్నలిస్టులసమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ టి యు డబ్ల్యూ జె 2025 మీడియా డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్, దేవులపల్లి అమర్, ఐజేయు మాజీ అధ్యక్షులు, కే.విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, కె.రాంనారాయణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి, ఐజేయు, కె. సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజేయు, కల్కూరి రాములు, ఉప ప్రధాన కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, కె. శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, యం. వెంకట్ రెడ్డి, కోశాధికారి, టీయుడబ్ల్యూజే, ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, టీయుడబ్ల్యూజే, హెచ్.యూ.జే. అధ్యక్షులు, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గురువారం నాడు గృహ నిర్మాణ, సమాచార, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు మంత్రిగారికి శుభాకాంక్షలను తెలియజేశారు. స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐ.జి. శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ శ్రీ వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్ తదితర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధితులకు నష్టపరిహారమందేలా చూస్తా

- **గాజులరామారం చౌరస్తా విస్తరణలో భూములు కోల్పోతున్న బాధితులతో మాట్లాడిన కమిషనర్, కార్పొరేటర్**



**కుత్బుల్లాపూర్, జనవరి2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం విలేజ్ చౌరస్తాలో చౌరస్తా విస్తరణ సందర్భంగా వారి భూమిని కోల్పోతున్న బాధితులతో డిప్యూటీ కమిషన ర్ మల్లారెడ్డి తో కలిసి చర్చిస్తున్న బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి. భూమిని కోల్పోతున్న బాధితు లకు తప్పకుండా వారికీ నష్ట పరిహారం ఇప్పిస్తాని వారు భరోసా ఇచ్చారు .

### కొత్త సంవత్సర కానుకగా కొత్త మెట్రో

## కారిడార్ల నిర్మించడం మన అదృష్టం

- **మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**
- **సీఎం రేవంత్‌రెడ్డి సృజనాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు**



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం న్యూస్) :** గ్రేటర్ హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ రెండు కీలక మెట్రో కారిడార్లు నిర్మించడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చాలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. మెట్రో రైల్ ఫేస్-2 బీ లో భాగంగా ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బండ్,బోయిన్ పల్లి,సుచిత్ర సర్కిల్,కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయా, ఓఆర్ఆర్ మీదిగా 23 కిలోమీటర్ల వరకు జెబియస్ నుండి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల వరకు నిర్మాణం పొడగించే ప్రతిపాధనపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన కనెక్టివిటీని కోరుకునే నివాసితులకు ఈ పొడిగింపు కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వంతో ఈ అంశాన్ని ఎన్నిసార్లు లేవనెత్తినా పట్టించుకోలేదన్నారు.ఈ ప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరిస్తున్నందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మానం



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన కాంగ్రెస్పార్టీ యువజన విభాగం ఎన్నికలలో గెలుపొందిన పలువురు నాయకులకు స్థానిక తాజ్ హొటల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాజిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘణ సన్మానం జరిగింది. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగడానికి రాహుల్ గాంధీ ప్రవేశ పెట్టిన యువజన కాంగ్రెస్ ఎలక్షన్ ప్రక్రియ గొప్ప అవకాశంగా మారిందన్నారు. పార్టీ అన్ని వర్గాలను ప్రోత్సహిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా విభాగాలకు ప్రత్యేక అవకాశం కల్పించి ఉత్సహావంతులైన యువతను ప్రోత్సహించడం వలన సమన్యాయం జరిగే అవకాశం కేవలం కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉందన్నారు. యువజన నాయకులు క్రమశిక్షణ చిత్తశుద్ధితో పనిచేసిన వారిని అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందన్నారు. నియోజకవర్గ ఇన్చార్జీ వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషిచేయాలని కోరారు. సన్మానం పొందిన వారిలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి యం.డి. సజ్జు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు ఆడెపు శ్రీకాంత్, బొరగాల సంపత్, కందుల సందీప్, చింతల నరేష్, చిట్యాల రేవంత్, యం.డి. సల్మాన్, హుజురాబాద్ మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సందీప్, ప్రధాన కార్యదర్శులు అజయ్, ఎస్టి. సమీ, కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి గాలిబ్ నవీన్, కార్యదర్శి ఆసిఫ్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు ఆకినపల్లి శ్యామ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ బండారి సదానందం, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఖాలీక్ హుస్సేన్, నాయకులు సంగెం శ్రీనివాస్, కొలిపాక రమేష్, మాచర్ల నరేష్ పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల సంబురాలు

- **పలుగుట్ట గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా**
- **సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది**
- **సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**



**చేవెళ్ల జనవరి 02(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలోని పలుగుట్ట గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి పెంటయ్య అధ్యక్షతన నూతన సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 100 వసంతాలు పూర్తి చేసుకున్న ఒకే ఒక్క పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది కమ్యూనిస్టులు అమరులు అయ్యారని జైలల్లో జీవిత కాలం గడిపారని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని ఆ రోజుల్లోనే కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి 44 రకాల చట్టాలను తీసుకొచ్చిన ఘనత ఒక్క ఎర్రజెండాకే దక్కుతుందని తెలిపారు నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజాకళ్లను భూస్వాములను తరిమికొట్టిన గొప్ప చరిత్ర గల పార్టీ ఏదైనా ఉందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో పెద్దన్న పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి సిపిఐ పార్టీ దోహదపడిందని తెలిపారు గ్రామాలలో ప్రజా సంఘాల నిర్మాణం జరగాలని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క ఘనతను చాటాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ బి కేయూ జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య బాబురావు మండల ఐఐటీయూసీ నాయకుడు యాదగిరి మండల మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఆశ వర్కర్లు మీనాక్షి కళావతి పద్మ రఘు సత్తయ్య యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

- **ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం : అచ్చంపేట ఎమ్మెల్యే**





**మహేశ్వరం, జనవరి 2 (నినాదం న్యూస్) :** ఉమామహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా మాధవ రెడ్డి తో కలిసి ఉమామహేశ్వర క్షేత్రంలో ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఏర్పాట్లపై పాలకమండలి చైర్మన్ సభ్యులు సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదుపరి అమ్రాబాద్ మండలంలోని తెలుగు పల్లి గ్రామ సమీపంలో ఉన్న నల్లమల అడవిలో కొలువుదీరిన అంతర్గంగా వద్దా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు అర్చకులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

- **రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు**

**నిజామాబాద్,జనవరి2 (నినాదం న్యూస్):** ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హర్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్ధిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.

# రైతుబంధు సాయంపై విలీనమేషాలు

- **రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు**
- **కేసీఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం**
- **కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల**



**నిజామాబాద్,జనవరి2(నినాదం న్యూస్):** సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు విలీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం..
ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ధి చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు. అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదల్కె రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడిసెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

# గోవాలో ఏపీ యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్, జనవరి2 (నినాదం న్యూస్):**
న్యూ ఇయర్ వేడుకల వేళ గోవాలో దారుణం జరిగింది. కొత్త సంవత్సరం వేడుకలకు గోవా వెళ్లిన ఆంధ్రప్రదేశ్ యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.
వివరాల్లోకి వెళ్తే.. న్యూ ఇయర్ వేడుకల కోసం తాడేపల్లిగూడెం నుంచి ఓ ఎనిమిది మంది యువకులు గోవా వెళ్లారు. డిసెంబర్ 29వ తేదీన అర్ధరాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్‌లో 8 మంది దిగారు. 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. రెస్టారెంట్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఫుడ్ రేట్ల గురించి ప్రశ్నించిన యువకులపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రవితేజ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా రవితేజ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై రవితేజ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భారతీయ జనతా పార్టీకి భారీ షాక్

**- బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి 2 (నినాదం న్యూస్):** నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## వరాహ అవతారంలో రామయ్య

**భద్రాచలం, జనవరి 2 (నినాదం న్యూస్):** దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.

### మౌలిక వసతుల కోసం

## మెడికల్ విద్యార్థుల ధర్నా




**కుమ్రంభీం ఆసిఫాబాద్, జనవరి2(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రదర్శనలు వ్యక్తమ వుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళాశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూనిఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడిగేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెంబర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు



**న్యూఢిల్లీ, జనవరి2 (నినాదం న్యూస్):** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## అందుకే ఆ దేవుడ్ని ప్రార్థించా : అజిత్ పవార్ తల్లి




**ముంబై, జనవరి2 (నినాదం న్యూస్):** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

## చెట్టును ఢీకొట్టిన ఆటో :15 మంది కూలీలకు గాయాలు

**మెదక్, జనవరి2 (నినాదం న్యూస్):** కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు



**హైదరాబాద్, జనవరి 2(నినాదం న్యూస్):** చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడిరది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడిరది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

# డ్యూటీ విషయంలో ఇద్దరి పోలీసుల మధ్య గొడవ

**సూర్యాపేట, జనవరి 2 (నినాదం న్యూస్):** పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హెూంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.

# మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల, జనవరి2(నినాదం న్యూస్):** అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పాడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. ఎంతో ఉత్సాహంగా తన క్లాస్‌మేట్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు సదరు విద్యార్థిపై దాడి చేశారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదక ర సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంభీరావు పేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివకిశోర్ అనే10వ తరగతి విద్యార్థి న్యూ ఇయర్(బుధవారం) సందర్భంగా తన క్లాస్‌మేట్ అమ్మాయికి విషెస్ చెప్పాడు. కాగా, మా అమ్మాయికి విషెస్ చెప్తావా అని బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శివకిశోర్‌పై దాడి చేశారు. మనస్థాపానికి గురైన శివ కిశోర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య విషయం తెలుసుకొని అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, జనవరి 2(నినాదం న్యూస్):** కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు

సూర్యాపేట, జనవరి2 **(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# పాఠశాల ఉన్నా పంతుళ్ళు లేరు...?



**కోదాడ(అనంతగిరి), జనవరి 2(నినాదం న్యూస్):** పాఠశాల ఉన్న ఉపాధ్యాయులు లేక మా గ్రామ గిరిజన బిడ్డలు ప్రైవేటు బడులకు వెళ్లి చదువుకోవలసి వస్తుందని అనంతగిరి మండలం పాత గోల్ తండ ఆవాస గ్రామమైన మీట్యా తండా గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల పడుతున్న ఇబ్బందుని గుర్తించి అదే గ్రామానికి పాఠశాల స్థలాన్ని దానంగా అందించిన స్థలదాత భూక్య చెన్నయ్య గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గ్రామంలోని విద్యార్థుల కోసం స్థలాన్ని దానంగా ఇచ్చినప్పటికీ పాఠశాలలో ఉపాధ్యాయులను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. గత ఏడాది వరకు నడిచిన పాఠశాల ఈ ఏడాది విద్యార్థులు లేక వెలవెలబోతుందన్నారు. అధికారులను అడిగితే విద్యార్థులు రాకపోవడంతోటే ఉపాధ్యాయులను ఏర్పాటు చేయలేదని సమాధానం చెబుతున్నారని, కనీసం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చేరాలంటే గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులకు మోటివేషన్ చేసే విధంగా బడిబాట కార్యక్రమం వంటివి ఏర్పాటు చేయలేదని వారు ఆరోపించారు. గత్యంతరం లేని పరిస్థితులలో వేరే కోదాడలోని ప్రైవేట్ పాఠశాలలో తల్లిదండ్రులు అప్పులు తీసుకువచ్చి తమ పిల్లలను చదివించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడిలో విద్యార్థుల చేరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## బిజెపి బూత్ కమిటీల ఎన్నిక



**చౌటుప్పల్ జనవరి 2(నినాదం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని 30,31,34 బూత్ లకు బిజెపి బూత్ కమిటీల ఎన్నిక స్థానిక కౌన్సిలర్, బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి గోశిక పురుషోత్తం పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. 30వ బూత్ అధ్యక్షులుగా గోశిక ధనుంజయ,31వ బూత్ అధ్యక్షులు చింతకింది సంపత్ 34వ బూత్ అధ్యక్షులు గోషిక భావనఋషి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి బిజెపి నాయకులు గోషిక మురళి, గోశిక భాస్కర్, నోముల రఘునాథ్, బడుగు కృష్ణ, జెల్లా నారాయణ, గోశిక నరహరి, కర్నాటి మోహన్, బడుగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన



**సుల్తానాబాద్, జనవరి 02 (నినాదం న్యూస్):** ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింద ని లయన్స్ క్లబ్ ప్రతినిధులుపేర్కొన్నారు.గురువా రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జి.ఎల్.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉ దార నేత్ర వైద్యశాల రేకుర్తి చైర్మన్ పి డి జి కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకా రంతో నేత్ర వైద్య నిపుణులు ప్రభాకర్ బృందం 1 50 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ పరీక్షలు చేసిన అనంతరం కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ కా ర్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కు మార్,జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్,జూలూరి అశోక్, కో శాధికారి పూసాల సాంబమూర్తి దావల్ల నరేందర్, దీకొండ భూమేష్,తమ్మనవేని సతీష్,నోముల వే ణుగోపాల్, ఏనుగు నరేందర్ రెడ్డి,నాగమల్ల ప్రశాం త్, జూపల్లి తిరుమలరావు నేత్ర వైద్య నిపుణులు ప్రభాకర్,కళాశాల ప్రిన్సిపల్ బందారి కమలాకర్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



**చింతపల్లి ,జనవరి 2 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ , డైరీ లను నాంపల్లి సబ్ ట్రెజరీ అధికారి ఐ డి. ప్రసన్నకుమార్ గురువారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యు టి ఎఫ్.అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ బడుల అభివృద్ధికి పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ.లక్ష్మి ,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు, ఉపాధ్యక్షులు బి.వెంకటేశం, ఎం.స్వర్ణ కుమారి, కోశాధికారి ఇ. స్వామి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ మోహన్ ,సీనియర్ కార్యకర్తలు జి. దేవకుమార్ , జి. శ్రీరాములు, వై.శ్రీరాములు, డి. నరసింహ, హనుమంతు, కిషన్ లాల్, సులేమాన్, ఏడుకొండలు కృష్ణ ఉషా రాణి, శ్రీలత సంధ్యారాణి పాఠశాలఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 4న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహణ

**పెద్దపల్లి,జనవరి-02(నినాదం న్యూస్):** ఈ నెల 4న శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 216 జయంతిని పురస్కరిం చుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 4న శనివారం రోజున ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు,ఇట్టి కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలి

**మెట్ పల్లి, జనవరి 2(నినాదం న్యూస్):** మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామాల్లో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ పలువురు నాయకులు గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ లత,డిసిఓ కు వినతిపత్రం సమర్పించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శ ప్రకారం నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు సమన్వయ కార్యక్రమంలో భాగంగానూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

## అల్లూరు గ్రామ దేవతలను దర్శించుకున్న
# ఎంఎల్ఏ మక్కాన్ సింగ్



**8ఇంక్లైన్ కాలనీ,జనవరి 02, నినాదం న్యూస్:** 18వ,డివిజన్ అల్లూరు గ్రామంలో ప్రతిష్టించిన గ్రామ దేవతలు బొడ్రాయి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్,డివిజన్ అధ్యక్షులు మార్క రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా 2,50,000 విరాళంగా గ్రామ కమిటీ సభ్యులకు ప్రజల సమక్షంలో అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు అనేక సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము అని అన్నారు. రామగుండం ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అనేక పరిశ్రమలతో పాటు ఈ ప్రాంతాన్ని వ్యాపార కేంద్రంగా మార్చడానికి అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు, అదేవిధంగా కార్పొరేషన్ సంబంధించి అన్ని డివిజన్లో 300 కోట్ల నిధులతో రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టి పనులు జరుగుతున్నాయి అని మాట్లాడారు.జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ , కార్పొరేటర్ సాగంటి శంకర్ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి, ఇంచార్జ్ దేవనపల్లి చక్రపాణి, గట్ల రమేష్,ముస్తాఫా, సదానందం,శనిగరపు తిరుపతి, దాసరి రాజిరెడ్డి, మెతుకు అవినాష్, అఫ్సర్, పూజారి రాకేష్, మేకల అజయ్, సారయ్య నాయక్, మార్కండేయ, సంపత్, పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ అదనపు కలెక్టర్లకి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్



**గోదావరిఖని జనవరి 02 (నినాదం న్యూస్):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం రోజు అంతర్గాం మండలం పొట్యాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏదులాపురం వెంకటేష్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ వేణు లకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## గత ప్రభుత్వం రోళ్లవాగును మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చింది


**-రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం**

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

**-రోళ్లవాగును పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల, జనవరి 2(నినాదం న్యూస్ ):** : గత ప్రభుత్వం రోళ్లవాగు ప్రాజెక్టును మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చిందని, రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. గురువారం బీర్పూర్ మండలంలోని రోళ్లవాగును ప్రాజెక్టును ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి లిఫ్టుపై ఆధారపడి సుమారు 15 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగు చేయడం జరుగుతుందని, కొన్ని కారణాలతో గోదావరిలో అనుకున్నంత నీరు లేకపోవడంతో సాగుకు ఇబ్బంది కల్గుతుందని, రైతులు తమ దృష్టికి తీసుకవచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి ఒక టిఎంసి నీటిని విడుదలకు కృషి చేస్తామన్నారు. గత పాలకులు రోళ్లవాగు ప్రాజెక్టు రీడిజైనింగ్ పేరుతో రూ.60కోట్లతో ప్రాజెక్టు పనులను ప్రారంభించి ప్రాజెక్టు అంచనాను రూ.140 కోట్లకు తీసుకెళ్లి కమిషన్లకు ఆశపడి రోళ్లవాగు ప్రాజెక్టును మరో కాళేశ్వరం ప్రాజెక్టుకు మార్చారని ఆరోపించారు. రోళ్లవాగు ప్రాజెక్టు సామర్థ్యం 0.25 టిఎంసి నుండి 1 టిఎంసికి పెంచినప్పుడు నాటి పాలకులు నష్టపోతున్న అటవీ భూములకు ప్రత్యామ్నాయ భూములను కేటాయించలేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, గతంలో నీటిపారుదలశాఖ, అటవీశాఖ అధికారులు, కాంట్రాక్టర్ కు సమన్వయలోపంతో పనులు సరిగ్గా జరగలేదన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడి రోళ్లవాగు ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేసేలా చూస్తామని, ఏప్రిల్, మే నెలల్లో వచ్చే నీటి ఎద్దడి పరిస్థితి జనవరి మొదటి వారంలోనే రావడంతో రైతులకు ఇబ్బందులు కల్గకుండా రోళ్లవాగు ప్రాజెక్టు నుండి తాత్కాలిక ప్రతిపాదికన నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక



**జగిత్యాల, జనవరి 2 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా జమియత్ అహెహదీస్ నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా అబ్దుల్ రషీద్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ హైదర్ అలీ, షేక్ హుస్సేన్, కార్యదర్శిగా సయ్యద్ సుఫీయాన్, కోశాధికారిగా షేక్ రఫీక్లను ఎన్నుకున్నట్లు జాతీయ ఉపాధ్యక్షుడు హాఫేజ్ అబ్దుల్ ఖయ్యుం తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటి సభ్యులు లియాఖత్ అలీ, హషీమ్ అలీ, ఖమరోద్దీన్, జిల్లా జమియత్ అహ్లేహదీస్ సభ్యులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా కలిసి పని చేసి

# ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



**ఎల్కతుర్తి, (నినాదం న్యూస్ ):** పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ప్రతి గ్రామములో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రవాణా శాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో గ్రామగ్రామాన ప్రతి ఇంటింటికీ అవగాహన కల్పించాలి.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేసింది.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాంసన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం. డైట్ చార్జీలు పెంచాం.సంక్రాంతికి రైతు భరోసా ఇస్తాం..గత ప్రభుత్వం గుట్టలు ,కొండలు ,రియల్ ఎస్టేట్ లకు ఇచ్చింది.ఇందిరమ్మ ఇళ్లు సర్వే జరుగుతుంది..ఇల్ల కేటాయింపు లో ఎవరి ప్రమేయం ఉండదనీ తెలిపారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తాం..హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంపొందిస్తా.మీ గ్రామాల్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేస్తా అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్న రుణమాఫీ అమలు చేశాం . 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.కాంగ్రెస్ నేతలు గ్రామాల్లో ప్రజలకు మార్గదర్శకత్వం చేయండి.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేవారు నిత్యం ప్రజల్లో ఉండాలి . మీరు కష్టపడండి మీ వెనకాల నేనుంటా అన్నారు.ప్రతి స్థానం కైవసం చేసుకుంటాం.పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు అవే వస్తాయి.. ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. తొందరపడవద్దని హితవు పలికారు.ఎల్కతుర్తి కి దేవాదుల నీళ్లు తీసుకొచ్చి సాగు నీరు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సంతాజి. గొర్రె మహేందర్, అశోక్ రెడ్డి, గోలి రాజేశ్వరరావు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు

# ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 02 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్నంలోని సిర్పూర్ పేపర్ మిల్లు క్రికెట్ గ్రౌండ్ లో బుధవారం రాత్రి తెలంగాణ సాంస్కృతిక శాఖ మరియు మోక్షిత డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు, ఆనంద్ మేళ జరిగాయి.ఈ సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిర్పూర్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఎస్పీఎం అడిషనల్ జనరల్ మేనేజర్ గిరీష్ బాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారులు కీలకపాత్ర పోషించారని, వారికి దక్కాల్సిన గౌరవం, భృతి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు దోంగ్రి సంతోష్ ను ఎమ్మెల్యే అభినందించారు.కాగజ్ నగర్ నుండి వచ్చిన కళాకారులు వివిధ రకాల నృత్యాలను ప్రదర్శించి ప్రజలను అలరించారు.సీనియర్ కళాకారులు అతడుపుల నాగరాజు, దరువు అంజన్న, సుందిళ్ల రాజన్న, వెంకటేష్, మేడి కార్తీక్, శ్రీమన్నారాయణ, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**జగిత్యాల, జనవరి 2 (నినాదం న్యూస్):** వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో మిషన్ భగీరథ, అమృత్ 2.0 అభివృద్ధి పనులపై ఆర్ డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్ ఈఈ, డిఈలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ. అమృత్ 2.0 అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించాలని, ప్రణాళికపరంగా పనులను పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలన్నారు. రాబోయే వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ చిరంజీవి, ఈఈలు సంపతిరావు, శేఖర్రెడ్డి, డిఈలు, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో విస్తరణపై స్పష్టత ఇవ్వాలి

**ఎమ్మెల్యే కెపి వివేకానంద డిమాండ్**



హైదరాబాద్,జనవరి2(నినాదం): మేడ్చల్, శావిరీర్‌పేట వరకు మెట్రో మార్గం పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల విజయమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఆయా మార్గాల్లో పనులను మొదటి ప్రాధాన్యంగా పెట్టుకొని పూర్తి చేయాలన్నారు. ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. 'మాజీ సీఎం కేసీఆర్ మార్గంలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడవక తప్పదు. మేడ్చల్, శావిరీర్‌పేట్ వరకు మెట్రోమార్గం పొడిగిస్తూ సీఎం చేసిన ప్రకటనతో అది రుజువైంది. మెట్రో విషయంలోనే కాదు.. జలవనరులు, విద్యుత్ శాఖలోనూ కేసీఆర్ చూపిన మార్గంలో ముందుకు వెళ్లాల్సిందేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాయదుర్గం నుంచి శంషాబాద్‌కు ప్రారంభమైన పనులను రద్దు చేసింది. ఆ పనులు మళ్లీ మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలి. సైంటిఫిక్‌గా స్టడీ చేసి పనులు ప్రారంభించిన మెట్రో రూట్‌ను రద్దు చేయొద్దు. ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి ఏడాది కావొస్తున్నా.. ఇప్పటివరకు త్తటెడు మట్టి కూడా వేయలేదు. ' అని వివేకానంద అన్నారు.

## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

యాదాద్రి భువనగరి,జనవరి2(నినాదం): మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు తరలిస్తారు.బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్?కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్?కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్‌కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపించాల్సి ఉంటుంది.

## తమిళనాడులో ఘరానా మోసం 8 ప్రదేశాల్లో సోదాలు

కోల్‌కతా, జనవరి 2 (నినాదం): తమిళనాడులో ఘరానా మోసం జరిగింది. అయితే ఆ కేసుకు సంబంధించిన తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టరేట్ అధికారులు బెంగాల్‌లోని 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. కోల్‌కతాలో పార్క్ స్ట్రీట్, సాల్ట్ లేక్, బగుహతి ఏరియాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. మరో జిల్లాలోని మూడు ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. సాల్ట్ లేక్ ఏరియాలో ఇవాళ జరిగిన తనిఖీల్లో.. ఈడీ అధికారులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బగుహతి ఏరియాలో ఉన్న ఓ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో తనిఖీలు జరుగుతున్నట్లు ఈడీ అధికారి తెలిపారు. ఈశాన్య భారత్‌కు చెందిన పలు రాష్ట్రాల వ్యక్తులు ఈ క్రైంలో పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, జనవరి 2 (నినాదం):** రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతోంది. 24వ రోజు ఉద్యోగులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ట్వీట్లను ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫొటోలను ఫేస్ మాస్కులుగా ధరించిన నిరసన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎస్ఏ ఉపాధ్యాయుల రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. విద్యాశాఖలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు పలు జిల్లాల్లో వంటా వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. నారాయణపేట, ఆదిలాబాద్, జనగామ, జోగులాంబ గద్వాలతో పాటు పలు జిల్లాల్లో వంటా వార్పు నిర్వహించారు.

# కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్లక తప్పదు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



**జనగాం,జనవరి2(నినాదం):** మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కేసీఆర్ కుటుంబం పెద్దఎత్తున తెలంగాణ వనరులను కొల్లగొట్టి అవినీతికి పాల్పడిరదని ఆరోపించారు. నీతివంతులం.. నిజాయితీపరులమని మాట్లాడుతున్న వీరి కుటుంబంపై ఎందుకు ఆరోపణలు వస్తున్నాయని నిలదీశారు. కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసులో ఇరుక్కొని తీహార్ జైలులో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అలాగే ఫార్ములా ఈ కేసులో రేపో మాపో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లబోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు కడియం శ్రీహరి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, హరీష్ రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చేశారని ఆరోపణలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం అంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబోతున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. వీరిరు నిజాయితీపరులు అయితే వీరిపై ఇన్ని కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని నిలదీశారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు రూ.10 కోట్ల ఆస్తుల లేని వీరికు.. ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని.. వందలాది ఎకరాల భూములు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. .

## 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు



న్యూఢల్లీ, జనవరి 2 (నినాదం): మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళుతుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

## పెళ్లిపేరుతో మహిళకు వేధింపులు

### అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జనవరి2(నినాదం):** ప్రేమ, పెళ్లి పేరుతో టీవీ సీరియల్ నటిని వేధింపులకు గురిచేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ మహిళ(29) యూసుఫ్‌గూడ ప్రాంతంలో తన పిల్లలతో కలిసి నివసిస్తోంది. సెప్టెంబరు నెలలో ఓ సీరియల్‌లో చేస్తున్న సమయంలో బత్తుల ఫణితేజ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. ఈ క్రమంలోనే నవంబరులో ఆమెను వివాహం చేసుకోవడానికి అతను ముందుకు రాగా.. తనకు పెళ్కై భర్తకు దూరంగా, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్న విషయాన్ని చెప్పి.. పెళ్లికి నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి అతను అసభ్యకరమైన సందేశాలు, వీడియోలు ఆమె వాట్సప్‌నకు పంపుతున్నాడు. ఆమె అత్త ఇంటి చిరునామా తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆమె గురించి చెడుగా చెప్పాడు. బాధితురాలు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడు కాళ్ల బేరానికి వచ్చాడు. తన ప్రవర్తన కారణంగానే ఇదంతా జరిగిందని ఆమెకు సెల్ఫీ వీడియో పంపించాడు. బాధితురాలి క్యారెక్టర్‌ను దిగజార్చేవిధంగా దుష్ప్రచారం చేయడంతో ఫణి తేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

## రైతు భరోసా కమిటీలతో కాలయాపన

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెపిల్పినేత**



హైదరాబాద్,జనవరి2(నినాదం): కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?బ్జడెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోందని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# అన్నా వర్సిటీలో అత్యాచార ఘటనలో న్యాయ పోరాటం ఏదీ


- విరీడియా దృష్టి ఆకర్షించేందుకు యత్నం
- రాజకీయ పార్టీల తీఉపై మండిపడ్డ హైకోర్టు



**చెన్నై,జనవరి2(నినాదం):** అత్యాచార ఘటనలో న్యాయం చేయాలన్న డిమాండ్ పక్కకు పోయి, రాజకీయ పోరాటాలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి సందర్భాలపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అన్నాయూనివర్సిటీ ఘటనపై విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసుల తీరు, రాష్ట్రంలో నెలకొంటున్న పరిణామాలపై మద్రాస్ హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను ఒక హెచ్చరికగా భావించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపడిరది. విద్యార్థినిపై లైంగిక దాడికి నిరసనగా ఆందోళన చేపట్టేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారంటూ పట్టలి మక్కల్ కట్చి పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పి.వేల్‌మురుగున్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌లో రాజకీయ కోణం తప్ప.. బాధితురాలికి న్యాయం చేయాలన్న తపన కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కేవలం విరీడియా దృష్టిని ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు నిరసనలను ఉపయోగించుకుంటున్నాయని, అందులో నిజాయితీ ఉండటంలేదని జస్టిస్ వేల్‌మురుగన్ అన్నారు. ఈ సందర్భంగా విరీడియాపైనా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అలాగని, సమస్యలను రిపోర్టు చేయడం సరికాదనడం తన ఉద్దేశం కాదని చెప్పారు. కొన్ని విషయాల్లో విరీడియా అనుసరిస్తున్న పద్ధతి సరికాదని వ్యాఖ్యానించారు. ' కులం, మతం, స్త్రీ,పురుష వివక్ష తదితర అసమానతలు కొనసాగుతున్న ఈ కాలంలో జీవించి ఉండటం నాకు సిగ్గేస్తోంది. నిజంగా మనమంతా సిగ్గుపడాలి. గట్టిగా చెప్పాలంటే.. అలాంటి నేరాల్లో మనమంతా సహనిందితులమే' అని జస్టిస్ వేల్ మురుగన్ అన్నారు. అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థినిపై డిసెంబరు 23న రాత్రి జరిగిన లైంగిక దాడి తమిళనాట తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చి..ఆమె స్నేహితుడిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలు తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు. ధైర్యం చేసి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన మద్రాసు కోర్టు.. ఈ కేసు దర్యాప్తునకు కేవలం మహిళా అధికారులతోనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఇప్పటికే ఏర్పాటు చేసింది. అంతేకాకుండా బాధితురాలికి రూ.25 లక్షల మధ్యంతర పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# పట్టుకునేందుకు ప్రయత్నించిన వారిపై పులి దాడి

**జైపూర్, జనవరి 2 (నినాదం):** గ్రామంలో కొన్నిరోజులుగా సంచరిస్తున్న పులి మనుషులపై దాడి చేస్తున్నది. ఈ విషయం తెలిసిన అటవీశాఖ సిబ్బంది పలు వాహనాల్లో ఆ గ్రామానికి చేరుకున్నారు. పులిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే రెస్క్యూ వాహనంపై దాడికి పులి యత్నించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సుమారు 42 పులులున్న సరిస్కా టైగర్ రిజర్వ్ నుంచి మూడు పులులు తప్పించుకున్నాయి. ఆ అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల్లో అవి సంచరిస్తున్నాయి. పొలంలో పని చేస్తున్న మహిళతో సహా ముగ్గురు వ్యక్తులపై ఒక పులి దాడి చేసింది. వారిని జైపూర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, పులి సంచారం, దాడి గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో పలు వాహనాల్లో ఆ గ్రామానికి చేరుకున్నారు. మత్తు ఇంజెక్షన్ ఇచ్చి పులిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా రెస్క్యూ వాహనంపై పులి దాడి చేసింది. దానిపైకి జంప్ చేసేందుకు ప్రయత్నించింది. ఆ తర్వాత పులి అక్కడి నుంచి పొదల్లోకి పారిపోయింది. మరోవైపు వారం కిందట సరిస్కా టైగర్ రిజర్వ్ నుంచి తప్పించుకున్న పులి నంబర్ 2402ను పట్టుకుని కాపాడేందుకు అటవీశాఖ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అక్కడి నుంచి తప్పించుకున్న మరో రెండు పులులు జైపూర్ పరిధిలోని జామ్వా రామ్‌గఢ్ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. అయితే రెస్క్యూ వాహనంపై పులి దాడికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# సరిహద్దులు దాటించిన ప్రేమ..

## పెళ్లికి నో చెప్పిన ప్రేయసి, పాక్ జైల్లో యూపీ వ్యక్తి

**లక్నో:** ప్రేమ వ్యవహారం సరిహద్దులు దాటించింది. సోషల్ మీడియాలో పరిచయమైన యువతిని పెళ్లాడేందుకు ఒక యువకుడు అక్రమంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించాడు. అయితే పెళ్లికి ఆమె నిరాకరించింది. అక్రమ చొరబాటు గురించి తెలుసుకున్న పాక్ పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అతడి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లా ఖిత్కారి గ్రామానికి చెందిన 21 ఏళ్ల బాదల్ బాబుకు ఫేస్‌బుక్‌లో పాకిస్థాన్‌కు చెందిన 21 ఏళ్ల సనా రాణి పరిచయమైంది. గత రెండున్నర ఏళ్లుగా వారిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో పాక్ యువతిని కలిసి పెళ్లి చేసుకోవాలని అతడు భావించాడు.

కాగా, గత ఏడాది ఆగస్టులో పని కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు తన కుటుంబానికి బాబు చెప్పాడు. దీపావళికి ముందు తన కుటుంబానికి వీడియో కాల్ చేశాడు. తాను క్షేమంగా ఉన్నానని, పని కుదిరిందని తెలిపాడు. మొబైల్ ఫోన్ కొనే



స్థోమత లేకపోవడంతో స్నేహితుల ఫోన్ నుంచి వాట్సాప్ వీడియో కాల్ చేసినట్లు చెప్పాడు.

మరోవైపు ఫేస్‌బుక్ లవర్‌ను కలిసేందుకు బాబు పెద్ద సాహసం చేశాడు. జమ్ముకశ్మీర్ నుంచి సరిహద్దులు దాటి పాకిస్థాన్‌లోకి అక్రమంగా ప్రవేశించాడు. పంజాబ్ ప్రావిన్స్ మండి బహౌద్దీన్ జిల్లాలోని సనా రాణి గ్రామానికి వెళ్లి ఆమెను కలుసుకున్నాడు. పెళ్లి చేసుకుందామని చెప్పగా ఆ ప్రియురాలు నిరాకరించింది.

కాగా, బాబు అక్రమ ప్రవేశం గురించి తెలుసుకున్న పాకిస్థాన్ పోలీసులు డిసెంబర్ 28న అతడ్ని అరెస్ట్ చేశారు. సనాతోపాటు ఆమె కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. బాబుతో ప్రేమ వ్యవహారం గురించి ఆరా తీశారు. ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నామని, అయితే అతడ్ని పెళ్లాడటం తనకు ఇష్టం లేదని ఆమె చెప్పింది. ఈ నేపథ్యంలో అరెస్ట్ చేసిన బాబును కోర్టులో ప్రవేశపెట్టగా జనవరి 10 వరకు 14 రోజులు రిమాండ్ విధించింది. దీంతో అతడ్ని జైలుకు తరలించారు.

మరోవైపు బాదల్ బాబు పాకిస్థాన్‌లో అరెస్టైనట్లు తెలుసుకుని ఉత్తరప్రదేశ్‌లోని అతడి కుటుంబం షాక్ అయ్యింది. అతడి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలని కోరారు. పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చించి తమ కుమారుడ్ని విడిపించాలని మొరపెట్టుకున్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అలీగఢ్ ఎస్పీకి సమర్పించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖకు ఈ విషయాన్ని తెలియజేస్తానని ఆయన వెల్లడించారు.

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం
## పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం

**న్యూఢల్లీ, జనవరి2 (నినాదం):** అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హేవిరీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజీవ్రాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజీవ్రాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది.

## టీమిండియా క్రికెటర్లకు
# పోంజీ కుంభకోణం సెగ..!

### శుభ్‌మన్ గిల్‌కు సీఐడీ నోటీసులు..?



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.6వేలకోట్ల పోంజీ కుంభకోణం సెగ క్రికెటర్లను తాకింది. అధిక వడ్డీ ఆశ చూపి ప్రజల వద్ద నుంచి రూ.6వేలకోట్లు జమ చేసిన బీజెడ్ గ్రూప్ చీఫ్ భూపేంద్ర సింగ్ ఝూలాను ఇప్పటికే సీఐడీ అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. బీజెడ్ గ్రూప్‌లో ఐపీఎల్ ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, మోహిత్ శర్మ, రాహుల్ తేవాటియాతో పాటు పలువురు పెట్టుబడి పెట్టినట్లు సమాచారం.

రూ.450కోట్ల లావాదేవీలపై ప్రస్తుతం సీఐడీ విచారణ జరుపుతున్నది. ఇందులో గుజరాత్ టైటాన్స్ క్రికెటర్లకు సమన్లు జారీ చేసినట్లు తెలుస్తున్నది. ఈ మేరకు సేకరించి వివరాల ఆధారంగా చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. టీమిండియా క్రికెటర్ శుభ్‌మన్ గిల్ బీజెడ్ గ్రూప్‌లో రూ.1.95కోట్లు పెట్టినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. అలాగే, గిల్‌తో పాటు మరికొందరు క్రికెటర్లు ఇన్వెస్ట్ చేసినట్లు పేర్కొంది. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం ఆస్ట్రేలియా వెళ్లాడు. ఈ సిరీస్ ముగించుకుని స్వదేశం వచ్చాక గిల్‌ను సీఐడీ విచారించే అవకాశం ఉన్నది.

## ఇండోఫామ్ ఐపీఓకు
# ఇన్వెస్టర్ల స్పందన అదుర్స్..
### 227.57 రెట్లు సబ్ స్క్రిప్షన్



ట్రాక్టర్లు, క్రేన్లు, ఇతర వ్యవసాయ పరికరాలు తయారు చేసే సంస్థ 'ఇండోఫామ్' రూ.260 కోట్ల నిధుల సేకరణతో ఐపీఓకు వెళ్లింది. గురువారం ఐపీఓ ముగింపు గడువు పూర్తయ్యే సరికి ఇండో ఫామ్ షేర్ 227.57 రెట్లు సబ్ స్క్రైబ్ అయ్యింది. 84.70 లక్షల షేర్లకు 1,92,75,49,292 షేర్ల కోసం ఇన్వెస్టర్లు బిడ్లు దాఖలు చేశారు. ఇందులో నాన్ ఇన్ స్టిట్యూషన్ ఇన్వెస్టర్లు 501.65 రెట్లు సబ్ స్క్రిప్షన్ బిడ్లు వేశారు. క్వాలిఫైడ్ ఇన్ స్టిట్యూషన్ బయ్యర్స్ 242.40 రెట్లు, రిటైల్ ఇండివిడ్యుయల్ ఇన్వెస్టర్లు 101.64 రెట్లు బిడ్లు దాఖలు చేశారు.

అంతకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.78 కోట్ల నిధులు సేకరించింది ఇండో ఫామ్. ప్రమోటర్ రణ్ బీర్ సింగ్ ఖాడ్వాలియాకు చెందిన 35 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా, 86 లక్షల షేర్లు తాజా ఇష్యూ జారీ ద్వారా ఇండో ఫామ్ ఐపీఓకు వెళ్లింది. ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను భవిష్యత్ పెట్టుబడి అవసరాల కోసం ఖర్చు చేస్తామని ఇండో ఫామ్ తెలిపింది. ఐపీఓలో షేర్ల జారీ ధర రూ.204–215గా నిర్ణయించారు. అంటే రూ.260 కోట్ల విలువ గల ఐపీఓకు రూ.41,459 కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి.